# ఆప్తమిత్రుడు

అద్దంలో ఆరోసారి తన అందాన్ని చూసుకొన్న సత్యం మరోసారి టైము చూసుకొన్నాడు. తొమ్మిదిన్నరయింది. ఆరు నిమిషాలనుంచి కష్టపడితే ఇప్ప టికి తన మేకప్ పూర్తయింది. ఇప్ప టికే అయిదు నిమిషాలు లేటు. లత కాలేజికి బయలుదేరే వేళయింది. తన స్నేహితుడు ఆనంద్ ఈపాటికి రెడీ గానే లతా వాళ్ళ యింటిముందు వుండి వుంటాడు. తను తొందరగా పోయి ఆనంద్‌ని కల్సుకోవాలి. మరోసారి అద్దంలో చూసుకొని బయలుదేరాడు సత్యం.

నేడు రాజకీయాలో ఇద్దరు నాయ కులు ఎంత కాలం కలిసివుంటారో చెప్పలేం. ని రోజు ఉదయం తొమ్మిది న్నరకు సత్యం, ఆనంద్‌లు కలవటం మటుకు ఖాయం. వారిద్దరు కల్సుకునేది లత అనబడే ఒక కాలేజి అమ్మాయి యింటిముందు. అక్కడినుంచి తిన్నగా ఆ అమ్మాయిని కాలేజిదాకా దిగబెట్ట టం వారి కలవాటు. ఆ ఇద్దరిలో ఎవరు ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నారో చెప్ప లేంగాని, ఆ అమ్మాయి మటుకు ఎవర్నీ ప్రేమించడంలేదు. వీలయినంతవరకు ద్వేషిస్తుంది, పెంపుడు కుక్కల్లాగా వెంటబడే వీళ్ళంటే ఆ అమ్మాయి కసహ్యం. లత యింట్లో తను పెంచే తెల్లని బొచ్చుకుక్కంటే ప్రేమకలదు కాని ఆ అమ్మాయి దృష్టిలో వీళ్ళు గజ్జికుక్కలు.

ప్రతీ రోజులాగానే ఆ రోజుకూడా ఆఅమ్మాయి కాలేజికి బయలుదేరింది. వీరూ బయలు దేరారు. మధ్య

మధ్యలో జోక్సు విసురుకొంటూ తమ విట్లకి తామే నవ్వుకొంటూ, ఆ అమ్మాయి కూడా నవ్వుతోందని తల పోస్తూ. అదే చూడరా ఆనంద్ ఆమె కట్టిన చీర. ఆహా రంగుల దోమతెర" సత్యం మాట పూర్తి కాకుండానే ఆనంద్ అందుకొన్నాడు. "ఆమె జడ విలువ రూపాయిబేడ. అంటే నవరం విలువ రూపాయి, పూలు బేడ. వెరసి రూపాయి బేడ." ఈ విధంగా సాగి



ద్వితీయ బహుమతి రూ. 25

యస్. వి. విజయ సాంబశివరావు

బి. యస్. సి; బి. ఇ. 2/3
ఆంధ్ర యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల, వాల్తేరు.

పోయిందీ వారి వర్ణన. దీనివల్ల వారికి లాభించిందేమోగాని ల త కు మ టు కు దుఃఖం. తలనొప్పి రెండూ వొచ్చాయి.

రోజులు ఈ విధంగానే గడుస్తున్నాయి. సత్యం ఆనంద్‌ల కార్యం క్రమలో మార్పులేదు. ఒక రోజున సత్యం బాబాయి గారమ్మాయి రాధ పై చదువుల కోసమని ఆవూరొచ్చి సత్యం వాళ్ళింట్లో దిగింది. ఒకనాడు రాధ సినిమాకివెడుతూ సత్యాన్ని పిలిచినా తన కేవో పనులున్నాయని చెప్పి వెళ్ళిపోయాడు సత్యం.

ఆ రాత్రి ఇంటికి తిరిగొచ్చినసత్యం అప్పటికే తిరిగొచ్చిన రాధను చూచి ఆశ్చర్యపోయాడు. విచారంగాకూర్చొని వున్న రాధ దగ్గిరచేరి అసలు సంగతేమిటని లా లిం చి అ డి గా డు. 'అన్నయ్యా ఈవాళ సినిమాకెళ్ళానా? హాల్లో నా వెనకచేరిన అబ్బాయిలు కొంతమంది నన్నేడిపించారు. అందులో ముఖ్యంగా ఒకబ్బాయి ఇంటర్వెల్లో కావాలని నా కాలు నొక్కాడు' అని చెప్పి బావురుమంది రాధ. 'వెధవలు. తమ అక్కా చెల్లెళ్ళు అలాంటి వారనే బుద్ధుండదు గాడిదలకి ఆ సమయానికి. లేదు. నువ్వేం దిగులు పడకమ్మా! రేపెప్పుడన్నా అతన్ని నాకు చూపు. మంచి గుణపాఠం నేర్పుతాను' అని సత్యం ఓదార్చాడు.

మర్నాడు ఆదివారం కాబట్టి సత్యం ఎనిమిదయినా నిద్ర లేవలేదు. ఇంతలోకే రాధ పరుగు పరుగున వొచ్చి సత్యాన్ని నిద్రలేపి, 'అన్నయ్యా నిన్న చెప్పానే అతను మనింటికే వస్తున్నాడు. త్వరగా రా అన్నయ్యా.'

'ఆ. ఏడీ వెధవ. రానీబుద్ధిచెప్తాను. అని పెద్ద హీరోలాగా బయటకు పరుగెత్తిన సత్యం అలానే స్థాణువులాగా నిల్చుండిపోయాడు. ఆ వొచ్చినవాడు, 'అడుగో అతనే' అని రాధ చూపిన వాడు....ఆనంద్.

★★★



